# పేరులో ఏముంది . . .

– డా. ఊటుకూరి విజ్ఞానేశ్వర కుమార్

...అన్నాడొక వింత వేదాంతి. What is in a name, a rose by any name - - - -? అని ప్రవచించాడు Shakespeare మహాశయుడు. కానీ పేరు లేకుండా బతక గలమా, బతుకు తెల్లార్చుకోగలమా చెప్పండి. మనిషికైనా మానుకైనా దేనికైనా ఒక పేరంటూ ఉండాలి. అలాగని అన్ని పేర్లూ బావుండవు. కొన్ని పేర్లు అందంగా ఉంటాయి, కొన్ని పేర్లు అదో మోస్తరు గా ఉంటాయి మఱి కొన్ని విచిత్రంగా ఉంటాయి అదేమిటబ్బా అనిపిస్తాయి. మొన్నొక రోజు మా పిల్లలు పట్టు పట్టారు నీకు ఇవాళ ఇన్ని ఏళ్ళు (ఎన్నయితేనేమి లెండి) వచ్చాయి హోటలుకెళ్ళాలీ అనీ. గమనిక: తప్పు పట్టకండి, 'అక్కడి' పద్ధతి ప్రకారం తినే చోటిని Hotel అంటున్నాను.

ఎక్కడికనడిగితే వాళ్ళు చెప్పిన హోటలు పేరు విని నాకు నవ్వాగలేదు. అలా కారు నడుస్తూన్నంత సేపూ నాకు మఱో ఆలోచనా సాగలేదు.

మొదట్లో ఏ ఊళ్ళోనైనా Indian Restaurants ఉన్నాయా అని వెతుక్కోవాలంటే phone book లో I for India House, T for Taj Mahal చూసుకుంటే సరిపోయేది. అవి తప్పితే మరో పేరు అరుదుగా ఉండేది. ఇప్పటికీ Taj Mahal Restaurant అని కొడితే గూగుల్లో 50 పేజీలొచ్చాయి hits. మెల్లి మెల్లిగా తాజ్మహాళ్ళు ఎక్కువైపోయి Jewel of India, Utsav లాంటి పేర్లు ఫాషనైనాయి. ఈ మధ్య మఱీ హోటళ్ళెక్కువైపోయి వాటికి పేర్లు పెట్టటం కష్టమైపోతోంది. 'అక్కడైతే' ఇంచక్కా రామ కృష్ణా విలాస్, లక్ష్మీ శివ శంకర నిలయం, శంకర పార్వతీ కేఫు అని A to Z వరకూ ఉన్న దేవతల నామాలూ, అమ్మమ్మా తాతయ్యల జ్ఞాపకాలూ ముందు నుంచీ వెనుక నుంచీ కలిపేసీ విరిచేసీ పెట్టేసుకోవచ్చు. అదిక్కడ బావుండదాయె. ఇక మన (వంటా వార్పూ) సంస్కృతీ సాంప్రదాయాల మసాలా ఘాటు తగిలేలా ఎలాంటి పేర్లు పెడుతున్నారో చూడండి . . . . .

లవంగాలు Clove, Route 46, Budd Lake, NJ, మేము వెళ్ళిన రోజు కొంచెం మంది ఎక్కువైనట్టున్నారు మజ్జిగ బాగా పల్చన జేశారనిపించింది. మళ్ళీ వెళదామంటే ఒప్పుకోలేదు మా ఆవిడ. ఇప్పుడెలా ఉందో తెలియదు మఱి.

మసాలా ఏలక్కాయలు Alaichi Masala, 488 Amsterdam Ave., Btwn 83rd & 84th St, NYC. Reviews బాగానే ఉన్నాయి గానీ 64th street లో ఉన్న Indian Consulate దాటి పైకి ఎప్పుడూ వెళ్ళలేదు కాబట్టి నాకు తెలియదు.

(ఉత్తి) ఏలక్కాయలు Cardamom, Birmingham, UK, కస్తూరి Kasturi, Southport, UK. ఈ వెబ్ సైటు లో చూడండి చేతులు బారజాపి పిలుస్తున్నాడు హోటలాయన పాపం. http://www.kasturirestaurant.com/pix/kasturi_anhar_1280_1024.jpg అటుకేసెళ్తే తిని ఎలా ఉందో చెప్పండి.

జాపత్రి Cinnamon, Rte 10 West, Morris Plains, NJ, పంజాబీలు, కొంచెం అలవాటు చొప్పున అతి మర్యాద చేస్తారనిపిస్తుంది కానీ food బాగానే ఉంటుంది.

కుంకం పువ్వు Saffron, Rte 10 East, East Hanover, NJ, పాత కాలపు కావిడి పెట్టెలూ పెంకుటింటి నిట్రాతి కంభాలూ అదీ అట్టహాసంగా ఉంటుంది లోపల. Food గూడా బాగానే ఉంటుంది.

బిరియాని పత్తా (తేజ్ పత్తా) Bay Leaf, 49 W 56th St., Btwn 5th & 6th Ave., NYC. Utsav దగ్గఱ లో మన హోటలు మఱోటుందని చూడలేదెప్పుడూ. వెళ్ళి చూడాలెలా ఉందో.

పోనీ లెండి ఈ ఏలకులూ, లవంగాల కోసమేగదా వాస్కోడగామా దగ్గఱి నుంచి విక్టోరియా గారి దాకా మన దేశం వచ్చిందీ కొలంబస్ అమెరికా కనుక్కుందీ. అలాంటి సుగంధ ద్రవ్యాలకి గుర్తింపు తేవడం మంచిదే అని సరి పెట్టుకోవచ్చు గానీ మరీ ఉప్పూ, కారం, తాలింపూ, తెప్పాలా అని హోటలు పేర్లా!

ఉప్పూ కారం Salt & Pepper, 139 W 33rd St., Btwn 6th & 7th Ave., NYC, తాలింపు Tadka, 229 E 53rd St. Btwn 2nd & 3rd Ave., NYC. అప్పలేమీ బాగోలేదని వెబ్బు మీద వ్యాఖ్యానం. మన పాక పురాణానికంతటికీ మూలమైన ఈ 'తాలింపు' హోటలెలా ఉందో మఱి!

పచ్చి మిరప కాయ Mirchi, NYC. పేరు లో ఉన్న పస కూరల్లో కనిపించ లేదు నాకైతే.

పండు మిరప కాయ Yellow Chilli, Jubilee Hills, Hyderabad. ఒక పేరు మోసిన వంటాయన దీని ఇంటాయన. తమాషా డిషెస్ తో బావుందిక్కడ.

చైనా మిరప్పండు Chinese Mirch, Lexington Ave & 28th street, NYC. Indian Chinese food. బాగానే ఉందిక్కడ.

చింత పండు Tamarind, 3rd Ave. & 94th St., NYC. ఏదో పాత రాచిప్ప లాటి పేరు గానీ భోజనం బాగానే ఉంది.

కరివేపాకు Curry Leaf , 99 Lexington Ave. at 27th Street, NYC. మా పిల్లలు తరుచు గానే వెళతారిక్కడికి, బావుందంటారు.

పొదీనాకు Mint , 150 E 50th Street, New York, NY, కొత్తిమీర

Coriander Indian Bistro, 910 Haddonfield-Berlin Rd. (Ritz Cenrter), Voorhees, NJ. Reviews బ్రహ్మాండంగా ఉన్నాయి గానీ మాకు చాలా దూరం. మీరెవరైనా వెళ్తే ఎలా ఉందో చెప్పండి.

హడావిడీ సడామయం Curry in a Hurry, 119 Lexington Ave. at 28th St., NYC. పేరుకి తగ్గట్టే ఉన్నదిక్కడ గందరగోళం, food ఏమీ బాగో లేదంటుంది  మా అమ్మాయి. కూరా నారా Curry & Curry 153, E 33rd St. Btwn 3rd & Lexington Ave, NYC. మామూలు గా ఉంటుందిక్కడ.

పచ్చళ్ళు Chutnys, Himayayt Nagar Main Road, Hyderabad, పేరుకి తగ్గట్టు ఇక్కడ పచ్చళ్ళు బ్రహ్మాండగా ఉన్నాయి. బాబాయి హోటలు ఇడ్లీ చిరంజీవి దోశా బావున్నాయి.

చేపల కూర  Bengal Curry & Kabab, 65 W Broadway, Btwn Murray & Warren St. NYC అన్నీ జల పుష్పాలే (చేపలు) ఉంటాయెమోలేనని వెళ్ళలేదిక్కడికి.

తాలింపుల డబ్బా Cafe Masala, 151 Remsen St. at Clinton St., NYC, పసుపూ కుంకం  Vermilion, 480 Lexington Ave. at 46th St.., NYC, అట్ల పెనం Tawaa, 401 E 68th St. at 1st Ave., NYC, చల్లంగడి  Lassi, 28 Greenwich Ave | Btwn Charles & W 10th St., NYC, ఇదే రొట్టెల కొట్టు Roti Roll Bombay, 994 Amsterdam Ave. at 109th St., NYC, పానగల్ పార్కు Chennai Garden, 22nd & Lexington Avenue, NYC, మద్రాసులో పానగల్లు పార్కు గుర్తు వచ్చింది నాకు ఈ హోటలు పేరు వినగానే. పేరేమైనా దోశ అమోఘంగా ఉందిక్కడ. తప్పక వెళ్ళండి ఆనందించండి.

లక్ష్మీ విలాస్ Rupee Room, East Brunswick, NJ  పేరుకి రూపాయి పావలా గానీ భోజనం మరీ  అణా కాణీ లెవెల్లో ఉందన్నాడు మా బావమ్మర్ది.

రాగి చెంబు Copper Chimney, 28th St, Btwn Park & Lexington Ave., NYC, సర్వనాశ్ Saravana's, Lexington Avenue & 24th Street., NYC, ఖర్మ మా అమ్మాయికి నోరు తిరక్క 'శరవణాస్' అన్న చక్కటి పేరుని నాశనం చేస్తుంది కానీ మంచిదే ఈ హోటలు.

వంట మనిషి Bawarchi, 1149 1st Ave. at 63rd St., NYC. వంటవాడు లేకుండా హోటలెలా ఉంటుందండీ. ఐనా పేరుకి తగ్గట్టు వంటా వడ్డనా బానే ఉన్నాయి.

మాల్గుడి Malgudi, Oaktree Rd., Edison, NJ  ఆర్. కే. నారాయణ గారు చెప్పిన బోర్డ్ లెస్ హోటలు గుర్తుకి తెస్తూ బాగానే ఉంది.

మీరే చెప్పండి, పేర్లు విచిత్రంగా లేవూ?